



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఫిబ్రవరి 14, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ఫ్యూచర్ సిటీలో మైక్రోసాఫ్ట్ ఏఐ ఎక్సలెన్స్ సెంటర్

### ఏఐ పాఠాలు.. ఉద్యోగులకు శిక్షణ: సీఎం రేవంత్



- 500 ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు తర్ఫీదు: సీఎం రేవంత్‌రెడ్డి
- ఏఐ ఫౌండేషన్ అకాడమీ 'అడ్వాంటేజ్ తెలంగాణ' ద్వారా నిర్వహణ
- పరిపాలన, ప్రజాసేవలోనూ కృత్రిమ మేధ వినియోగం
- గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త భవనాన్ని ప్రారంభించిన సీఎం
- ప్రభుత్వ భాగస్వామ్యంతో 3 కార్యక్రమాలు: మైక్రోసాఫ్ట్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్ సంస్థ భాగస్వామ్యంతో ఏర్పాటైన ఏఐ ఫౌండేషన్ అకాడమీ 'అడ్వాంటేజ్ తెలంగాణ'కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శిక్షణ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

2లో



## ఈ రోజు చాలా ముఖ్యమైనది!

- మోదీతో భేటీకి ముందు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య
- ఇరువురు నేతల మధ్య సుంకాలపై చర్చ?
- ఎలాన్ మస్క్, తులసీ గబార్డ్‌తో మోదీ భేటీ
- చదువుకోండి.. పని చేసుకోండి!
- భారతీయ విద్యార్థులకు యూకే ఆహ్వానం

వాషింగ్టన్, ఫిబ్రవరి 13: ప్రధాని మోదీతో భేటీకి కొద్ది గంటల ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియాలో పెద్ద బాంబ్ పేల్చారు! ప్రతీకార రుసుములపై తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో కీలక పోస్ట్ చేశారు. "మూడు వారాలు గొప్పగా నడిచాయి. కానీ, ఈ రోజు మరింత ముఖ్యమైనది. ప్రతీకార రుసుములపై నిర్ణయం ఉంటుంది. మేక్ అమెరికా గ్రేట్ అగైన్" అంటూ ట్రంప్ గురువారం 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. అంటే మోదీతో జరిగే సమావేశంలో సుంకాల విషయంపై తప్పనిసరిగా చర్చ జరుగుతుందని భావిస్తున్నారు. అమెరికా ఉత్పత్తులపై వివిధ దేశాలు విధిస్తున్న దిగుమతి సుంకాలు చాలా ఎక్కువగా ఉంటున్నాయని ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడమే కాదు.. వాటికి తాము కూడా అదే రీతిలో బదులిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచారు. మరోవైపు ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధించారు. ఈ చర్యతో అమెరికా కంపెనీలు తయారీ చేసే ఉత్పత్తుల వినియోగం పెరుగుతుందని భావించారు. ఈ సుంకం భారత్‌కు కూడా వర్తిస్తుంది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారత్ స్టాక్ మార్కెట్ 1000కి పైగా పాయింట్లు నష్టపోయింది కూడా. ఈ సుంకం పెంపు అంశాన్ని కూడా ట్రంప్‌తో భేటీలో మోదీ లేవనెత్తుతారని భావిస్తున్నారు. భారత్ నుంచి అమెరికాకు పెద్దగా ఉక్కు ఎగుమతి కావడం లేదు. కానీ, ప్రపంచంలోనే అతిపెద్ద అల్యూమినియం ఉత్పత్తిదారుల్లో భారత్ ఒకటి. అలాగే అల్యూమినియం ఎగుమతుల్లో భారత్‌కు అతిపెద్ద మార్కెట్ అమెరికా. ట్రంప్ సుంకాలను పెంచిన నేపథ్యంలో

2లో

## 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

- అధినేత అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- పార్టీ రజతోత్సవాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపై చర్చించనున్న నేతలు
- పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్న మాజీ సీఎం

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సుదీర్ఘ విరామం తర్వాత ఈ నెల 19న పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు రానున్నారు. పార్టీ ఆవిర్భవించి ఈ ఏడాది ఏప్రిల్‌కు 25 ఏళ్లు కానుంది.



2లో



## పార్లమెంట్ ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు

- నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
- విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా
- వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం
- గందరగోళం మధ్య సభ వాయిదా

## కృష్ణా జల వివాదంపై 27న వాదనలు వింటాం

- 25లోపే షార్ట్ నోట్ ఇవ్వండి
- న్యాయవాదులకు సుప్రీం కోర్టు స్పష్టం
- తెలంగాణకు అన్యాయం జరగనివ్వం: ఉత్తమ్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదంపై ఈ నెల 27న సుదీర్ఘ వాదనలు వింటామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. 25లోపే అన్ని అంశాలపై షార్ట్ నోట్ సమర్పించాలని న్యాయవాదులను ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాలను విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయించాలని తొలుత నిర్ణయించారు. దీని ప్రకారం తొలుత బ్రిజేషకుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం మార్గదర్శకాలను జారీ చేసింది. అయితే, దీని వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం 1956లోని సెక్షన్3 ప్రకారం కృష్ణా జలాల పునఃపంపిణీని చేపట్టాలని

2లో

# ఫ్యూచర్ సిటీలో మైక్రోసాఫ్ట్ ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలన, ప్రజాసేవలోనూ ఏఐ సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో 1.2 లక్షల మందికి ఏఐ సాంకేతికతలో శిక్షణ కు 3 కొత్త కార్యక్రమాలను మైక్రోసాఫ్ట్ ప్రారంభించింది. సంస్థ కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్ గచ్చిబౌలిలో కొత్తగా నిర్మించిన భవనాన్ని సీఎం గురువారం ప్రారంభించారు.

**భవిష్యత్తు ఏఐ సాంకేతికతదే..**

'మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ నడుమ సుదీర్ఘ భాగస్వామ్యం ఉంది. అంతర్జాతీయ ఆవిష్కరణలపై హైదరాబాద్ నుంచి మైక్రోసాఫ్ట్ ఎంతో ప్రభావాన్ని చూపింది. సంస్థ కార్యకలాపాల విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభి స్తాయి. వారి సాధికారతకు కూడా ఇది దోహదపడుతుంది. భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీదే. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'అడ్వాంటేజ్ తెలంగాణ'కార్యక్రమం ప్రారంభమైంది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు తెలంగాణలో స్టార్టప్ వాతావరణాన్ని బలోపేతం చేస్తాయి. ఏఐ టూల్స్‌తో, ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఫ్యూచర్ సిటీలో 'ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్'ను ఏర్పాటు చేస్తోంది. ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను ఈ సెంటర్ అభివృద్ధి చేస్తుంది. ఆవిష్కరణలపై మైక్రోసాఫ్ట్‌కు ఉన్న నిబద్ధత తెలంగాణ పురోగామి విధానాలకు తోడ్పాటును అందిస్తుంది'అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

**అతిపెద్ద డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్లతో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. 'మెట్రో రైలు విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, విద్యుత్ వాహనాల ఉత్పత్తి కేంద్రం, క్వాంటమ్ ఇంజనీరింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్ తదితరాలతోపాటు మూసీ పునరుజ్జీవ పథకం ద్వారా హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. మూడు దశాబ్దాలుగా హైదరాబాద్‌తో అనుబంధం కలిగిన మైక్రోసాఫ్ట్ రూ.15 వేల కోట్లతో భారీ ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ల హబ్‌గా మారుతోంది. ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది..'అని శ్రీధర్‌బాబు తెలిపారు.

**అధునాతన ప్రమాణాలతో కొత్త క్యాంపస్**

మైక్రోసాఫ్ట్ గచ్చిబౌలిలో 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. ఈ సంస్థకు హైదరాబాద్‌లో ఇప్పటికే మూడు భవనాలు ఉన్నాయి. కొత్త క్యాంపస్‌లో 2,500 మంది ఉద్యోగులకు సరిపడా సదుపాయాలు ఉన్నాయి. భారత్‌లో మైక్రోసాఫ్ట్‌కు 20 వేల మంది ఉద్యోగులు ఉండగా, సగం మంది హైదరాబాద్ నుంచే పనిచేస్తున్నారు. కాగా నూతన భవన ప్రారంభం పురస్కరంచుకుని సంస్థ గురువారం పలు కీలక నిర్ణయాలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో 1.2 లక్షల మందికి ఏఐ సాంకేతికతలో శిక్షణ అందించేందుకు మూడు కొత్త కార్యక్రమాలను ప్రారంభించింది.

'అడ్వాంటేజ్ తెలంగాణ'పేరిట 500 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 50 వేల మంది విద్యార్థులకు ఏఐ పాఠాలతో శిక్షణ ఇస్తుంది. 'ఏఐ ఇండస్ట్రీ ప్రో'పేరిట 20 వేల మంది ఉద్యోగులకు ఏఐ నైపుణ్యంలో తర్ఫీదు ఇస్తుంది. 'ఏఐ గవర్నర్ ఇనిషియేటివ్'పేరిట సుమారు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టవిటీ వంటి కీలక రంగాల్లో శిక్షణ ఇస్తుంది.

**ఎక్స్‌లెన్స్ సెంటర్‌పై ఎంవోయూ**

ప్రభుత్వ భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌తో పాటు ఏఐ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో పెట్టుబడులు రెట్టింపు చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో అదనంగా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. దీంతో హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌కు అతిపెద్ద డేటా హబ్ గా అవతరించనుంది. ఇలావుండగా ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి మైక్రోసాఫ్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీ, ప్రెసిడెంట్ రాజీవ్‌కుమార్, ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆసుపత్రులపై పర్యవేక్షణ లోపం... డాక్టర్లుగా చలామణి అవుతున్న ఆర్‌ఎంపీలు

అయినా చర్యలు శూన్యం...
మరి జిల్లా వైద్య విభాగం అధికారి ఏమి చేస్తున్నట్టు?

ఆర్.ఎం.పి లు కూడా ఆసుపత్రులను
నిర్వహిస్తుంటే చర్యలు ఎందుకు తీసుకోరు?

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో
పూర్తిగా వ్యాపారమైన వైద్య సేవలు...

కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి మొదలుకొని, చిన్న చిన్న
క్లినిక్ ల వరకు రోగులను నిలువు దోపిడి చేస్తున్న వైద్యులు

అనుమతులు లేని ఆసుపత్రులు ఎన్నో...
క్లినిక్, ల్యాబ్ లకైతే లెక్కే లేదు

అయినా చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం
ఏమిటో డి ఎం అండ్ హెచ్ ఓ నే సమాధానం చెప్పాలి

ప్రతీ క్లినిక్ నుంచి కార్పొరేట్ ఆసుపత్రి వరకు జిల్లాలో
మామూళ్లను వసూలు చేస్తున్నది ఎవరు?

మేడ్చల్ మల్క్జిగిరి జిల్లా వైద్య విభాగంలో అన్నీ తానై
వ్యవహరిస్తున్న ఓ ఔట్సోర్సింగ్ అధికారి

సదరు అవుట్ సోర్సింగ్ అధికారికి డి ఎం అండ్ హెచ్ ఓ
అండదండలు పుష్కలమన్న ప్రచారం??

కోట్లాది రూపాయల ఆస్తులను కూడబెట్టిన ఔట్సోర్సింగ్
అధికారి?,

అతడి జీతం ఎంత??, ఇతర ఆదాయ వనరులేమిటి??

ఈ లెక్కకు మించి ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి?

ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఆదాయానికి మించిన ఆస్తులపై
ఎందుకు ఏసీబీ దృష్టి సారించడం లేదు?

**సమగ్ర వార్తా కథనం...**
**రేపటి వార్త మిర్రర్ దినపత్రికలో**

# వల్లభనేని వంశీ అరెస్టు..

ఆదేశాలతో ఏడీసీపీ రామకృష్ణ తన బృందంతో హుటాహుటిన హైదరాబాద్ చేరుకుని వంశీ కోసం గాలింపు చేపట్టారు. రాయదుర్గం మైహోం భుజాలోని తన ఇంట్లో ఉన్నట్లు తెలుసుకుని అక్కడకెళ్లి వంశీకి బీఎన్ఎస్ 47 (1) నోటీసును అందించి ఉన్నఫళంగా అరెస్టుు చేశారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో మధ్యాహ్నం విజయువాడకు తీసుకొచ్చారు. కొద్దిసేపు భవానీుపురం పోలీస్‌స్టేషన్‌లో ఉంచి, అనంతరం కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ కేసు విచారణ అధికారిగా వ్యవహరిస్తున్న సెంట్రల్ ఏసీపీ కె. దామోదరరావుతోపాటు లా అండ్ ఆర్డర్ ఏడీసీపీ జి. రామకృష్ణ రాత్రి తొమ్మిది గంటల వరకు వంశీని ఎనిమిది గంటలపాటు విచారించారు. అనంతరం.. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన్ను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరోవైపు.. వంశీ అనుచరులైన ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన ఏలినేని వెంకట శివరామకృష్ణప్రసాద్ (35), కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలుకు చెందిన నిమ్మ లక్ష్మీపతి (35)లను కూడా పటమట పోలీసులు గురువారం రాత్రి అరెస్టుచేశారు. వైద్య పరీక్షల నిమిత్తం వారినీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం.. వంశీని కోర్టులో హాజరుపరచగా అర్ధురాత్రి 2 గంటల వరకు వాదనలు కొనసాగాయి. న్యాయ వ్యవస్థ అంటే లెక్కలేనట్లుగా.. చంద్రబాబు ప్రభుత్వం వేధింపులతో బరితెగిస్తోందనడానికి వంశీ అరెస్టే ఉదాహరణ. ఎందుకంటే.. ఏకంగా న్యాయమూర్తి ఎదుట స్వచ్ఛందంగా 164 సీఆర్‌పీసీ కింద నమోదుచేసిన వాంగ్మూలాన్ని కూడా బేఖాతరు చేస్తూ అక్రమ కేసులకు టీడీపీ కూటమి సర్కారు తెగిస్తోంది. అసలు వంశీపై అక్రమ కేసుకు ప్రాతిపదికగా పోలీసులు చెబుతున్న గన్నవరం టీడీపీ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్ ముదునూరి సత్యవర్ధన్ ఫిర్యాదే అబద్ధమని కోర్టు సాక్షిగా ఇటీవల తేలిపోయింది. ఖాళీ కాగితాలపై తన సంతకం తీసుకుని ఫిర్యాదు చేశారని.. అసలు ఫిర్యాదులో ఏముందో కూడా తనకు తెలియదని సత్యవర్ధన్ సాక్షాత్తూ న్యాయమూర్తి ఎదుట స్పష్టంచేశారు. వంశీ తనను బెదిరించనేలేదని.. తనపై దౌర్జన్యం చేయలేదని స్వచ్ఛందంగా వెల్లడించి తన ఫిర్యాదును వాపసు తీసుకున్నారు. దీంతో ప్రభుత్వ పెద్దలు ఇది అవమానంగా భావించి ఎలాగైనా వంశీని అరెస్టుచేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో సుదీర్ఘ చర్చల అనంతరం సత్యువర్ధన్ కిడ్నాప్ పన్నాగం పన్నినట్లు తెలుస్తోంది. మరోవైపు.. పోలీసులు సైతం కోర్టులోని పరిణాుమాలున్నింటినీ బేఖాతరు చేస్తూ రెడ్‌బుక్ కుట్రనే కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో సత్యవర్ధన్ తమ్ముడు కిరణ్‌పై ఒత్తిడి తెచ్చి అవాస్తవ ఆరోపణలతో మరో అబద్ధపు ఫిర్యాదును ఈ నెల 12న ఇప్పించారు. మాజీ ఎమ్మెల్యే వంశీ, కొమ్మా కోట్లు, భీమవరపు రామకృష్ణ, గంటా వీర్రాజు తదితరులు తన సోదరుడిని కిడ్నాప్ చేసి కేసు వాపసు తీసుకునేలా బెదిరించి, భయపెట్టారని అందులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే పటమట పోలీసులు వంశీపై అక్రమ కేసు నమోదు చేశారు. అంటే.. తమకు అసలు న్యాయ వ్యవస్థ అంటే ఏమాత్రం లెక్కలేదన్నట్లుగా చంద్రబాబు ప్రభుుత్వం బరితెగిస్తోందన్నది వంశీ అరెస్టు ద్వారా స్పష్టమవుతోంది.కాగా, వంశీ అరెస్టుపై విజయువాడ పటమట పోలీసుస్టేషన్‌లో గురువారం హైడ్రాుమా నడిచింది. హైదరాబాదు నుంచి వంశీని పటుమట స్టేషన్‌కు తీసుకొస్తారని పోలీుసులు లీకులు ఇవ్వడంతో మీడియా అంతా అక్కడికి చేరుకుంది. చివరికి భవానీపురం స్టేషన్‌కు, అక్కడ వంశీని కారుమార్చి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో రైటర్, ఇతర సిబ్బంది కేసుకు సంబంధించిన పత్రాలను రహస్యంగా తరలించారు.

వంశీని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చిన పోలీసులు

వల్లభనేని వంశీకి రిమాండ్..

14 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్ ఇస్తూ 4%ష్ట్ర-ాజవీవీ% కోర్టు ఆదేశాలు జారి చేశారు. కాగా విజయవాడ సబ్ జైల్‌కి పోలీసులు వంశీని తరలించారు. వల్లభనేని వంశీతో పాటు లక్ష్మీపతి, కృష్ణప్రసాద్‌ను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

**సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ రికార్డు..**

మరోవైపు ముదునూరు సత్యవర్ధన్ గురువారం సాయయిత్రం పటమట పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యక్షముయ్యాడు. ఆయన్ను పోలీసులు రహస్యంగా స్టేషన్‌లో ఉంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. వంశీ అరెస్టు నేపథ్యంలో సత్యవర్ధన్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయటం చర్చనీయాంశంగా మారింది.

## టీడీపీలో చేరిన మాజీ మంత్రి ఆళ్లనాని

(మొదటి పేజీ తరువాయి)

**ఉండవల్లి ప్రతినిధి:** మాజీ మంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి ఆళ్ల నానిని సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సీనియర్ నేత సుజయ్ కృష్ణ రంగారావు, పాల్గొన్నారు.

## 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో పార్టీ రజతోత్సవాల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు ఈ నెల 19న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమయ్యే ఈ భేటీకి పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో పాటు జిల్లా అధ్యక్షులు, తాజా, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ప్రభుత్వ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, మాజీ జెడ్పీ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలకు పార్టీ తరఫున ఆహ్వానం పంపించారు. కేసీఆర్ అధ్యక్షత న జరిగే పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ నిర్మాణానికి సంబంధించి దిశానిర్దేశం చేస్తారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

**బహిరంగ సభ వేదిక ఖరారు చేసే అవకాశం**

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ అనుసరించాల్సిన కార్యాచ రణపైనా ఈ భేటీలో సమగ్రంగా చర్చిస్తారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఒత్తిడి పెంచడంతో పాటు ప్రజల హక్కులను కాపాడే దిశగా పార్టీ పరంగా నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తారు. ఈ నెలాఖరులో బీఆర్ఎస్ సత్తా చాటేలా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో సభా వేదికను కూడా 19న జరిగే భేటీలో ఖరారు చేసే అవకాశముంది. ఆహ్వానితులు కచ్చితంగా హాజరు కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**ఆరు నెలల తర్వాత..**

సుమారు ఆరు నెలల తర్వాత తెలంగాణ భవన్‌కు వస్తున్న పార్టీ అధినేత కేసీఆర్ పలు కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశముందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత ఏడాది జూలై 23న తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్ నేతలతో భేటీలో ప్రభుత్వ పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు, ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వంటి అంశాలను ప్రస్తావిస్తూ నేతలను తయారు చేసుకోవడం బీఆర్ఎస్‌కు కొత్త కాదంటూ వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికే పరిమితం అయ్యారు. అక్కడే పార్టీ నేతలు, కార్యకర్తలతో భేటీ అవుతూ పలు అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ వస్తున్నారు.

## ఈ రోజు చాలా ముఖ్యమైనది!

భారత్‌కు చెందిన వేదాంత, హిందాల్కో వంటి అల్యూమినియం ఉత్పత్తి సంస్థలు క్రమంగా ప్రత్యామ్నాయ మార్కెట్లను చూసుకోవాల్సి ఉంటుంది. అయితే మోదీ మాత్రం ట్రంప్‌తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని.. అవి టెక్నాలజీ, వాణిజ్యం, రక్షణ వంటి కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య బంధాలు మరింత బలోపేతం కావడానికి దోహదపడతాయని ధీమా వ్యక్తం చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టకముందే భారత్ లక్ష్యంగా పలు వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఉత్పత్తులపె భారీ దిగుమతి సుంకాలను విధిస్తోందని ఆరోపించారు. గత నెలలో భారత్, బ్రెజిల్, చైనా దేశాలతో అమెరికాకు ముప్పు పొంచి ఉందని కూడా వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో అమెరికా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గిస్తున్నట్లు భారత్ ఇటీవల ప్రకటించింది. విలాసవంతమైన మోటార్ సైకిళ్లు, కార్లు, స్మార్ట్‌ఫోన్ కాంపొనెంట్లపై దిగుమతి సుంకం తగ్గించింది. ఈ నిర్ణయంతో హార్లే డేవిడ్‌సన్, టెస్లా, యాపిల్ వంటి అమెరికా దిగ్గజ కంపెనీలకు లబ్ధి చేకూరనుంది. అయితే ట్రంప్ సుంకాలను పెంచడం వల్లే భారత్ కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరించలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**తులసీ గబార్డ్, మస్క్‌తో మోదీ భేటీ**

అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబార్డ్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఇంటెలిజెన్స్, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం, పెరుగుతున్న ముప్పుల విషయంలో ఇరుదేశాలు మరింతగా సహకరించుకోవడంతో పాటు పలు అంశాలపై చర్చించారు. అమెరికా అత్యున్నత ఇంటెలిజెన్స్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన హిందూ అమెరికన్ తులసిని మోదీ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైకేల్ వాల్జ్‌తో మోదీ సమావేశమయ్యారు. స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్‌తోనూ భేటీ అయ్యారు. మస్క్ తన ముగ్గురు పిల్లలతో వచ్చి బ్లెయిర్ హౌస్‌లో ఉన్న మోదీని కలిశారు.

**అమెరికాలో రేషన్ పద్ధతిలో కోడిగుడ్లు!**

అమెరికాలో ఇప్పుడు కోడిగుడ్లకు కొరత ఏర్పడింది. డజన్ గుడ్ల ధర ఏకంగా ఆల్‌టైమ్ రికార్డు గరిష్ఠం 4.95 డాలర్లకు చేరుకుంది. అయినా.. డిమాండ్‌కు తగ్గ సరఫరా మార్కెట్లో లేదు. దీంతో.. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్'.. 'నో ఎగ్స్'.. బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని స్టోర్లలో ఒక్కొక్కరికి రెండు ట్రేలు(డజన్ గుడ్లు), మరికొన్నింటిలో మూడు ట్రేలు విక్రయిస్తున్నారు. ఈ కొరతకు బర్డ్‌ఫ్లూ వ్యాప్తి ప్రధాన కారణం. జనవరిలో డజను గుడ్ల ధర 2.52 డాలర్లు ఉండగా.. డిసెంబరుకు 4.15 డాలర్లకు చేరుకుంది. ఇప్పుడు 4.95 డాలర్లకు పెరిగింది.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం గురువారం రాష్ట్రపతి పాలన విధించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 9న సీఎం బీరేన్ సింగ్ రాజీనామా సమర్పించటం, ఆ వెంటనే గవర్నర్ నివేదిక రాష్ట్రపతికి చేరటం వెంట వెంటనే జరిగిపోయాయి. 'మణిపూర్ గవర్నర్ అందజేసిన నివేదికతోపాటు ఇతర నివేదికల సమాచారం పరిశీలించాక, అక్కడ రాజ్యాంగబద్ధ పాలన కొనసాగించే పరిస్థితి లేదనే నిర్ధారణకు వచ్చాం. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 అధికారాలు ఉపయోగించి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో మణిపూర్ శాసనసభ సుప్త చేతనావస్థలో వెళ్తున్నట్టు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై విపక్ష కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ స్పందిస్తూ, 'రాష్ట్రంలో సామాజిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయిన తర్వాత కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 300మందికిపైగా ప్రాణాలు కోల్పోయాక, 60వేల మంది నిరాశ్రయులయ్యాక రాష్ట్రపతి పాలన విధించారు' అని ఆయన విమర్శించారు. కాగా, రాష్ట్ర శాసనసభ రద్దు కాలేదని, పరిస్థితులు మెరుగుపడ్డాక రాష్ట్రపతి పాలన ఎత్తేస్తారని మణిపూర్ బీజేపీ చీఫ్ ఏ శారద అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత శాసనసభ కాలపరిమితి 2027తో ముగియనున్నది. ఇక్కడ గత 21 నెలలుగా కొనసాగుతున్న అల్లర్లు, హింస కారణంగా దాదాపు 300మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సీఎం పదవికి బీరేన్‌సింగ్ రాజీనామా చేశాక, సీఎం అభ్యర్థిని ఎంపిక చేయటంలో అధికార బీజేపీ విఫలమైంది. పార్టీ ఎమ్మెల్యేలతో ఇంచార్జ్ సంబిత్ పాత్ర పలు దఫాలుగా చర్చలు జరిపినా.. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం రాలేదని తెలిసింది.



## నేత్రాలయ కంటి ఆసుపత్రి ఉచిత వైద్య శిభిరానికి భారీ స్పందన

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి జగిత్యాల డాక్టర్ మృదుల రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. ఈ శిబిరంలో దాదాపు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, మందులు మరియు చుక్కల మందులు ఉచితంగా పంపిణీ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ నేత్రాలయ ఐ కేర్ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ మృదుల రెడ్డి, గ్రామీణ వైద్యులు మోర వెంకటేశ్వర్లు, పొట్టవత్తిని నాగభూషణం, కారోబార్ బత్తుల రాజేందర్, బట్టు సాగర్, మరియు ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు గురువారం నిర్వహించారు.సరోజినీనా యుడు జన్మదిన సందర్భంగా ఆమె ఫోటోకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. సరోజిని నాయుడు జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వేముల మధు, ఆంగ్ల ఉపాధ్యాయులు కొండూరి రజనీకాంత్, సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత:

### - అధైర్య పడొద్దుఅండగా నేనుంటాను

### - బిజెపి సీనియర్ నాయకులు... పుల్లగూర్ల కృష్ణారెడ్డి

కల్వకుర్తి ఫిబ్రవరి13 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన వర్కుల రాములు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు పుల్లగూర్ల కృష్ణారెడ్డి ఆత్మకు శాంతి కలగాలని తెలిపే దక్షిణ ఆర్థిక సహాయం గా రూ"3000 రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఇటీవలే తగాదాల వల్ల గాయపడ్డ ఇరుకలి పోచయ్యకు రూ "3000 రూపాయలు శాస్త్ర చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ గౌడ్, సైదులు గౌడ్, కాలే సాయిలు, మంగలి శేఖర్, కాలే చంద్రయ్య, గోవర్ధన్ రెడ్డి, చాకలి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బాకారం వారి వివాహ మహొత్సవంలో పాల్గొని ఝాన్సీ- అనిల్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జైహింద్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ నాయకులు, వివేకానంద యువకేంద్ర సభ్యులు, బాకారం నాగరాజు సాగర్-రాణమ్మ దంపతుల కూతురు ఝాన్సీ-అనిల్ కుమార్ సాగర్ దంపతుల వివాహ మహొత్సవంలో పాల్గొన్న. స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరు గణేష్ సాగర్, భగీరథ ఆత్మ గౌరవ భవన ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ భాస్కర్, నీతి కార్ శ్రీనివాస్, బొడ్డుపల్లి లోకనాథం, కాటమయ్య దేవాలయ కమిటీ చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, గొల్లూరి మహేష్ సాగర్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, తెలంగాణ బిక్షం, డాక్టర్ లింగస్వామి, కాటమయ్య గుడి చైర్మన్ రాపర్తి కరుణాకర్, చిలువేరు ముత్యాలు, చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే 14న పరిష్కారం

### ఎంపీడీఓ శర్మ

మిర్యాలగూడ ఫిబ్రవరి 13:- (వార్త మిర్రర్) ఎంపీటీసీ జెడ్పిటిసి- 2025 ఎన్నికలు నిర్వహించుట కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు జాబితా ఈ నెల 11న పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ 14వరకు తీసుకోబడుననీ, స్వీకరించిన అభ్యంతరాలు, సలహా సూచనలు పరిష్కరించబడుతాయని ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు. మండల స్థాయి జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్షులతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మిర్యాలగూడ సమావేశంలో జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్షులు ఉపస్థితయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలున్నాయని అందులో 27,488 మంది పురుషులు, 28,467 మంది స్త్రీలు, 7 ఇతరులు మొత్తం 55,962 మంది ఓటర్లు నమోదు అయ్యారన్నారు. మిర్యాలగూడ మండలంలో మొత్తం 99 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. 2019- ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు 104 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. ప్రస్తుతం ఒక పోలింగ్ కేంద్రంలో 750 ఓట్ల వరకు ఏర్పాటు చేస్వామిని ఇందులో భాగంగా వెంకటాద్రిపాలెం- 1లో 2, వెంకటాద్రిపాలెం- 2లో 3, తుంగపహాడు 3, కొత్తగూడెం 2, హట్య తండా 1, బాదలాపురం 1, జేత్యతాండ 1 చొప్పున ఏర్పాటుచేసి ఏడు పోలింగ్ కేంద్రాలు అదే గ్రామంలోని ఇతర పోలింగ్ కేంద్రాలలో కలిపామన్నారు. జంకుతాండ యందు ఓటర్ల సంఖ్య పెరిగినందుకు రెండు పోలింగ్ కేంద్రములు అదనంగా ఏర్పాటు చేశామన్నారు. 400 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 8,401 నుండి 500 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 18, 501 నుండి 750 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 73, మొత్తం 99 ఏర్పాటు చేశామన్నారు. 2025 ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రములపై ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. ఇంతవరకు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బసవయ్యగౌడ్,



సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్, ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వస్కుల మట్టయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం. సైదయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

# రజక కులస్తుల గ్రామ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నాం ? కేతూరి శివన్న

### ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే న్యాయం చేయాలి ? జిలానీల నాగన్న

నిజామాబాద్, ఫిబ్రవరి 13(వార్త మిర్రర్): నిజామాబాద్ జిల్లా దేగాం గ్రామంలో రజకులను గ్రామ బహిష్కరణ చేసిన పెత్తందారుల పట్ల పోలీసులు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రజకులకు న్యాయం చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేసారు . ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారం కాకుంటే తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు నియోజకవర్గ కేంద్రా ల లో నిరసన కార్యక్రమాలు చేపడతాం మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఈ సమస్యను పరిష్కార దిశగా ఆలోచించి తగు న్యాయం చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ మరియొకసారి డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న జిల్లా అధ్యక్షులు జలనీల నాగన్న ఎస్ రాజు మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మహబూబ్నగర్ పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్ డి



యాదయ్య జిల్లా కార్యవర్గ సభ్యురాలు నాగమణి చంద్రయ్య కేశవులు నారాయణపేట జిల్లా నాయకులు కొత్తపల్లి నరసింహ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## చర్లపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా చెల్లా ప్రభాకర్



కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 13:భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ నూతన అధ్యక్షుడిగా కుషాయిగూడ కు చెందిన చెల్లా ప్రభాకర్ ను ఎన్నుకున్నారు.ఈ మేరకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గురువారం ప్రభాకర్ కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా చల్లా ప్రభాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణగా పని చేసే ప్రతి ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో ప్రాధాన్యత లభిస్తుందన్నారు.తనకు డివిజన్ బాధ్యతను అప్పగించిన ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఆదేశాలను మేరకు తన నాయకత్వంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాను అన్నారు.సీనియర్లకు ప్రాధాన్యత,కొత్తవారికి అవకాశం కల్పిస్తూ పార్టీని ముందుకు తీసుకువెళ్తానన్నారు.రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో చర్లపల్లి డివిజన్లో భారతీయ జనతా పార్టీ విజయ డంకా మోగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాదం,ఆనంద్ గౌడ్,నర్సింగ్ రావు, లక్ష్మణ్ గౌడ్,వెంకుల్,సహదేవ గౌడ్,శ్రీకాంత్,నవీన్,బోలె శ్రీనివాస్ ముదిరాజ్, రాం బాబు, నాగమణి,రామకృష్ణ, చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన

బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బైపాస్ ఓల్డ్ వివేరా హొటల్లో నిర్వహించిన. మీడియా సమావేశంలో భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారిని మర్యాదపూర్వకంగా కలిసిన. బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు, ఎమ్మెల్సీ కవితకు. భువనగిరి బిఆర్ఎస్ పార్టీ సమస్యలను ప్రజా పాలన పేరుతో అమలు కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని కవితతో తెలిపారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## క్యూ న్యూస్ రిపోర్టర్ గంగపురం సాయి గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

### మాధగోని జంగయ్య గౌడ్

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 13(వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండలశనార్తి తెలంగాణ పత్రిక రిపోర్టర్ గంగ పురం సాయి గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా తన నివాసానికి వెల్లి సాయి గౌడ్ కు శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభ్ఙాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్,మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైకని నరేందర్ యాదవ్, గోరెంకల నంద కుమార్ ముదిరాజ్,యండి.వాజిద్తదితరులు పాల్గొన్నారు



## వికలాంగుడికి అండగా నిలబడిన మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో

### జై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి రూ.25వేల ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 13(వార్త మిర్రర్):

రెండు కాళ్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వికలాంగుడికి చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి అండగా నిలబడ్డారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జై చారిటబుల్ చైర్మన్ చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి నారాయణపుర్ మండల పరిధిలోని సాయిగోని భావి గ్రామానికి చెందిన కొలను యాదిరెడ్డి ప్రమాదంలో కాలు కోల్పోవడం విషయం తెలుసుకునీ వారి కుటుంబానికి రూ .250 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.అలాగే పెన్షన్ నీ కూడా త్వరలో వచ్చేటట్టు చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారని వికలాంగుడికి తెలిపారు..ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రామస్వామి,శివానంద రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకుడు మన్నే నరసింహారెడ్డి,ఏనుగు జంగారెడ్డి,సయ్యద్ బాషా,తదితరులు,పాల్గొన్నారు.



## మిర్యాలగూడ డివిజన్ పౌల్ట్రీ ఫామ్ లో కనిపించని హెచ్పిఎఐ, అయినా పౌల్ట్రీ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

మిర్యాలగూడ ఫిబ్రవరి 13:- (వార్త మిర్రర్) హెచ్పిఎఐ (హైలీ పాతోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూ ఎంజా) సంబంధించిన లక్షణాలు మిర్యాలగూడ డివిజన్లోని పౌల్ట్రీ ఫార్మ్ ల కనిపించ లేదనీ, ఆందోళన వద్దని మిర్యాలగూడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మిర్యాలగూడ పశువైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కె.శంకర్ రావు తెలిపారు. గురువారం పశువైద్యశాలలో విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ లోని గ్రామాల్లో కోళ్ల ఫారాలను సందర్శించి కోళ్లను ఆయా మండల పశువైద్యాధికారులు పరిశీలించారనీ తెలిపారు. ఆయా కోళ్ల ఫారాలలోని కోళ్లకు ఎలాంటి లక్షణాలు లేవన్నారు. లక్షణాలు లేకుండా అకస్మాత్తుగా కోళ్లు ఎక్కువ సంఖ్యలో చనిపోయినట్లయితే గమనించి రైతులు దగ్గరలో ఉన్న పశు వైద్యశాలలో సమాచారం ఇవ్వాలన్నారు. చనిపోయిన కోళ్లను రోడ్లపై, మైదానంలో పారివేయకుండా పూడ్చి పెట్టాలని ఆమె కోరారు. ప్రజలు భయాందోళనలకు గురికావద్దని తెలిపారు. ఆయన వెంట ఆలగడప పశువైద్య శాల వైద్యాధికారి డాక్టర్ ఎన్. దుర్గారమాదేవి ఉన్నారు.



## అప్పుల బాధలతో రైతు ఆత్మహత్య

మిర్యాలగూడ ఫిబ్రవరి 13:-( వార్త మిర్రర్) వ్యవసాయం సాగక, అప్పుల బాధ భరించ లేక గిరిజన రైతు బలవన్మరణానికి పాల్పడ్డారు. మిర్యాలగూడ మండలం ఎర్రకాలువ తండా గ్రామానికి చెందిన నానావత్ హర్య (50) తన పొలం గురువారం ఉదయం 9:30 గంటలకు వేప చెట్టుకు ఉరి వేసుకుని మరణించాడని రూరల్ ఎస్ఐ పి. లోకేశ్ తెలిపారు. లక్ష్మి మృతుడు హారియా ఇద్దరూ తమకు ఉన్న 1:10 గుంటల భూమిని వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. తన పొలంకి నీళ్లు సరిగా పారడం లేదని, అలాగే కొన్ని అప్పులు అయినవని, బాధపడుతూ ఉండేవాడని గురువారం ఉదయం తన బిడ్డకు ఫోన్ చేసి ఆమెను చూడాలని ఉన్నదని ఇంటికి రమ్మని చెప్పి పొలం వద్దకు ఉదయం 9:30 గంటల తర్వాత వెళ్లి వేప చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబానికి అప్పగించామన్నారు.

## నిందితుడి ఆచూకీ తెలిస్తే పోలీసు స్టేషన్ లో తెలపాలి

### టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున

మిర్యాలగూడ ఫిబ్రవరి 13:-( వార్త మిర్రర్) గత కొన్ని సంవత్సరాలుగా మిర్యాలగూడ టూ టౌన్ లో కేసుకు సంబంధించిన క్రైమ్ నెంబర్ 69/2012, సెక్షన్ కింద 454, 380 ఐపిసి కింద నిందితుడైన గ్రంధి రవికుమార్ (26) లారీ క్లీనర్ ప్రస్తుతం మిర్యాలగూడ పట్టణం సీతారాంపురంలో ఉంటున్నాడని టూ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. అతని యొక్క ఎటువంటి ఆచూకీ తెలియడం లేదన్నారు. అతనికి సంబంధించిన వారు గానీ, అతనికి సంబంధించిన ఆస్తులు గాని ఏమైనా ఉన్నట్లయితే, అతను ఎవరికైనా కనిపించినట్లయితే తెలపాలన్నారు మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కు తెలిపాలన్నారు.



## ఘనంగా గంగాపురం సాయి గౌడ్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 13:( వార్త మిర్రర్ ) నారాయణపురం,తెలంసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం క్యూ న్యూస్ శనార్తి తెలంగాణ విలేఖరి గంగపురం సాయి గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ కేసరి మునుగోడు ఇంచార్జ్ కృష్ణ కుమార్ యాదవ్,తెలంగాణ గళం పత్రిక మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ సింగం కృష్ణ,మైనార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు ఎండి రహీం షరీఫ్, జనహితం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దువ్వ నవీన్ లు కలిసి శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సాయి గంగాపురం ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు.






## మిషన్ పరివర్తన్ యువతేజం జిల్లా కబడ్డీ పోటీలలో డివిజన్ క్రీడాకారులు ప్రతిభ చాటాలి

### డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ ఫిబ్రవరి 14:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్లియో స్పోర్ట్స్ ఎరేనా స్టేడియంలో గురువారం కబడ్డీ క్రీడల్లో గెలుపొందిన విజేతలైన టీంలకు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు బహుమతులు అందజేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలకు మేరకు మిషన్ పరివర్తన్ - యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోలీస్ సబ్ డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతిని మిర్యాలగూడ టీం గెలుపొందగా, రన్నర్ అప్ గా పెద్దవుర టీం ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే క్రీడా స్ఫూర్తితో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు పి. నాగార్జున, కె.వీరబాబు, జనార్ధన్, ఎస్ఐలు పి.లోకేష్, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, హరీష్రెడ్డి, గోపాల్రావు, చల్లా శ్రీనివాస్ యాదవ్, రాంబాబు, శ్రీనివాస్, పిడిలు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, శ్రీనివాస్ రెడ్డి, షాహిద్, కరుణాకర్ రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

## కోదాడ -జడ్చర్ల జాతీయ రహదారి నిర్మాణం కాకున్న ఆలగడప టోల్ వసూళ్లు అన్యాయం అఖిలపక్షం

మిర్యాలగూడ ఫిబ్రవరి 13:-( వార్త మిర్రర్) కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి పై మిర్యాలగూడ మండలం ఆలగడప టోల్ వసూల్ అన్యాయ మైనది శాస్త్రీ యమైనది కాదు కోదాడ ఖిఖమ్మం రహదారి విస్తరణ చేపట్టిన ఆధాని కంపెనీ కోసం కానీ డబ్బులు వసూలు చేయడానికి పనులు పూర్తి కాకున్నా దొడ్డి దారిలో అక్కడ టోల్ వసూల్ చేస్తూ వాళ్ళ అండతో ఆలగడపలో అక్రమంగా పైరవి ద్వారా పలుకుబడితో కొందరు అధికారులు నాయకులు గుత్తేదారులు కలిసి ఆడుతున్న నాటకమనీ మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో పలువురు అన్నారు. పనులు పూర్తి కాలేదు కాబట్టి ఆలగడప టోల్ ఎవరు కట్టొద్దు 20 కి. మీ పరిధిలో వున్నవాళ్లు అసలు కట్టొద్దన్నారు. వాళ్ళు నెలకు 365 కట్టమన్నా కట్టొద్దు న్యాయస్థానం ఆశ్రయించాలన్నారు. ఎంత మాత్రం జాతీయ రహదారి కాదు కేవలం జడ్చర్ల భద్రాచలం లింక్ రోడ్డు మాత్రమే ఇప్పుడు ఈ దారిలో తిరుగుతున్న వాళ్లంతా రహదారి పక్కన వున్న గ్రామాల వాళ్లే వీళ్లకు అది వర్తించదన్నారు. ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రతిఘటీంచాలన్నారు. పోరాడుదాం రండి పోయేదేమి లేదు టోల్ తప్ప. దేశంలో దాదాపు వెయ్యి టోల్ గేట్లున్న 2023-24 లో 55,844 కోట్లు టోల్ వసూలు అయినట్లు నితిన్ గడ్కరీ రాజ్యసభలోనే వెల్లడించారన్నారు. అప్పుడు 933 టోలగేట్లు మాత్రమే వున్నాయన్నారు. ఈ టోల్ వసూల్ లెక్కలు అనేవి ఎవరు నిజాలు చెప్పరు. అసలు పారదర్శకత ఉండదు.. వసూళ్లు అనేవి నిజాయితి గా జరగడం లేదు.మనం వాహనాలు కొనేటప్పుడే రోడ్డు టాక్స్ కడుతున్నాం. డీజిల్, పెట్రోల్ ధరలు ప్రతి ఏడు విపరీతంగా పెరుగుతున్నాయి.టోలగేట్ల దగ్గర వాహనాలు ఆపడం వలన టోల్ గెట్ వసూలు అయ్యే ఈ 60 వేల కోట్ల టోల్ కంటె ఎక్కువన్నారు.విపరీతమైన కార్బన్ ఉద్గారాలు గాలిలో కలిసి వాతావరణంలో విపరీతమైన వేడికి కారణం అవుతున్నాయన్నారు. ఎందుకంటే ప్రతి టోల్ ప్లాజా దగ్గర ఆగుతున్న వెహికల్స్ విడుదల చేసే కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ ఔత్కారాలు వాతావరణ కాలుష్యానికి కారణం అవుతున్నాయన్నారు. అంతేకాకుండా ఇలా టోల్ ప్లాజా దగ్గర సగటున ప్రతి వెహికల్ 30 సెకండ్ల నుండి రెండు నిమిషాల వరకు ఐడిల్ గా నిలబడడం వలన వృధా అవుతున్న పెట్రోల్ డీజిల్ విలువలు ఈ 60 వేల కోట్ల కంటే ఎన్నో



రెట్లు ఎక్కువన్నారు.టోల్ కంపెనీల లెక్కలు లు ఎవరు ఎంత నిజాయితీగా చేస్తున్నారన్నారు. అనేది ఎవరికి తెలియదు టోల్ కంపెనీలు ఎంత ఆదాయం ప్రభుత్వనికి ఇస్తున్నారు, ఎంత ఆదాయం పన్ను కడుతున్నారు. అనేదానికి ఎక్కడ కూడా సరైన నిర్ధారణ లేదనీ ఇదో అతి పెద్ద మాఫియా అన్నారు.టోల్ వల్ల దూర ప్రయాణికులకు విపరీతమైన సమయం వృధా అవుతుందన్నారు.ప్రతి టోల్ దగ్గర ఆగే వాహనాల వృధా చేస్తున్న పెట్రోల్, డీజిల్ విలువలు కనుక లెక్క కడితే ఇది 60 వేల కోట్ల కంటే ఇంకా ఎక్కువ టోల్ ఎత్తివేయడం మూలానకార్బన్ మోనాక్సైడ్ విడుదల కాలుష్యాన్ని విపరీతంగా తగ్గిస్తుందనీ టోళ్లు ఎత్తివేయాలన్నారు.రహదారుల నిర్మాణం, విస్తరణ పేరుతో దేశ వ్యాప్తంగా జరుగుతున్న పనుల్లో అధికవ్యయం, దుబార ఖర్చు ఉదా హరణకు చాలా చోట్ల కట్టే బస్టాప్ లు డివై డర్లు పక్కన కట్టే బరికేలేరన్నారు. ఇలా చాలా డబ్బు చేతులు మారూతున్నాయి పైస్థాయి అధికారులు, రాజకీయనాయకులు, గుత్తే దారులు బాగు పడుతున్నారు తప్ప ప్రజలను పట్టించు కోవడం లేదన్నారు. దీనితో పాలకులు ఎవరు వచ్చినా దోచుకు టునారన్నారు.సమావేశంలో మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, ధైద నాగయ్య, మీర్జా బుచ్చిరెడ్డి, రామన్న, మహేష్, పట్టేటి వెంకన్న, రమేష్ సైదులు వంశీ పాల్గొన్నారు.

## తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడు????

**విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్**

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 13 వార్త మిర్రర్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలుగడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.గురువారం నాడు కొండమల్లేపల్లి ఎస్ఎఫ్ఐ 6వ మండల మహాసభ శ్రీ కాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయింది అని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు




రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు.విద్యాశాఖ మంత్రిని నియమించాలని,విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈనెల 19,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు.అనంతరం నూతన ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీని అధ్యక్ష కార్యదర్శులు కే. నాతనియల్ నేర్లపల్లి జై చరణ్ తో పాటు 16 మందితో ఏకగ్రీవంగా కమిటీ ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ సిద్దు విజయ్ శివసాయి మురళి త్రిష శైలేజా పూజ కొర్ర దేనిష్ శరత్ రాము నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎం ఎస్ క్యూబిక్ మీటర్ కొలతలు రద్దు చేయాలి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 13 వార్త మిర్రర్ :కొండ మల్లేపల్లి లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ ఎం ఎస్, క్యూబిక్ మీటర్ కొలతలు తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాల పల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొండ మల్లేపల్లి మండలం చిన్న అడిచర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆనందు మాట్లాడుతూ ఎన్ ఎం.ఎం.ఎస(నేషనల్ మానిటరింగ్ సిస్టం) ద్వారా పని ప్రదేశంలో కూలీల ఫోటోలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేట్ మస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాక్ అకౌంట్లో వస్తాయి ఇది చట్ట వ్యతిరేకమైన చర్యని వారు అన్నారు గ్రామ ప్రాంతంలో సిగ్నల్ రాక డేటా సరిగా రాక పోవడం వల్ల ఆ రోజు వేతనాలు రాని పరిస్థితి ఉన్నది గ్రామీణ ఉపాధి కూలీలను గిరిజన ఇతర పేదలను పనికి దూరం చేసెడమే అవుతుందని పనిచేయగలిగిన ప్రతి ఒక్కరికి పని చూపాలని చట్టం ఇచ్చిన మౌలిక అంశాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు పనిచేసే వాచర్లకు 300 రోజుల పని కల్పించాలని రెగ్యులర్గా వాచర్లకు పని కల్పించాలని రోజుకూలి ఉపాధి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని క్యూబిక్ మీటర్ విధానం ఎన్.ఎం.ఎం.ఎస్ రద్దు చేయాలని సీనియర్ మెట్లను తీసుకోవాలి డిమాండ్



చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య కూలీలు సైదమ్మ కడారి నారయ్య కే లక్ష్మమ్మ ఊరే ఈదమ్మ పాల్గొన్నారు.

## ధర్మపురి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 13

ధర్మపురి బ్రహ్మోత్సవ ఏర్పాట్ల పై సమన్వయ సమావేశంలో అధికారులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ గురువారం రోజున మినీ కాన్ఫరెన్స్ హాల్ ధర్మపురి లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జరిగే బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై రివ్యూ నిర్వహించారు. మార్చి 10 వ తేదీ నుంచి 12 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రవాణాశాఖ తరపున భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలనుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఎండ వేడిమి కారణంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిరి, చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులు అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు కేటాయించిన సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పని చేసే ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ



ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. భక్తులకు 12 రోజుల పాటు ఉచిత అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ వో శ్రీనివాస్ కలెక్టర్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోకకుమార్, డి.ఎస్.పి రఘు చందర్, ఈవో శ్రీనివాస్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీవో మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అలరించిన భీమన్న యూత్ సాంస్కృతిక కార్యక్రమాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 13జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని భీమయ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతలను అలరించాయి. గ్రామ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ వల్లకొండ మహేష్, తురగ శ్రీధర్, మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, ప్రెస్ క్లబ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉప అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ లు మాట్లాడుతూ భీమన్న యూత్ చేపట్టిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణ లో జానపద, సినిమా పాటలకు నిర్వహించిన నృత్యాలు చూసిన ఆహుతులు మంత్ర ముగ్ధులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ జర్నలిస్టు వాసం లింబాద్రి, భీమన్న యూత్ అధ్యక్షులు పల్లికొండ సుధాకర్, ఉప అధ్యక్షులు ద్యవల్ల గంగాధర్, కునారపు భూమెన్, దేవుని నర్సయ్య, ఆర్మూరు శేఖర్, కల్లెడ అశోక్, దేవుని చిన్న రాజం పాల్గొన్నారు.



